


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 122 | శనివారం 7 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 122 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 SATURDAY JUNE 2025 | PAGES : 8 | Rs :2-00

## ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం: సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంతో పాటు, విశాఖపట్నంను ఒక ప్రముఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబు సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులు, ఉన్నతా ధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంధన పరివర్తన ప్రణాళికపై (స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్) ప్రభుత్వం, నీతి ఆయోగ్, మరియు ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.

**విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అద్భుతాలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగ దారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు.

### ఏఐలో నైపుణ్య శిక్షణ కోసం 'ఎన్ విడియా'తో

# ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం

**ఏఐ వర్సిటీ దిశగా కీలక అడుగులు: నారా లోకేశ్ సమక్షంలో కీలక ఒప్పందం**



అమరావతి: దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా"తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

**ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్శిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్ట్‌లు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది. ఈ కార్యక్రమంలో 'ఎన్ విడియా' సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేశ్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ సుమన్ కసానా, విద్యాశాఖ కార్య దర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తొక్కిసలాట ఘటన.. సీఎం సిద్ధరామయ్య పొలిటికల్ సెక్రటరీపై వేటు

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కే.గోవిందరాజ్‌ను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి అనుమతించడం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీంతో కర్ణాటక హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షల మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషాద ఘటనపై చర్యల్లో భాగంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఆర్‌సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించిన విషయం తెలిసిందే.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు: ఏపీ ప్రభుత్వం




అమరావతి: పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండలాల వారీగా ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ మార్గదర్శకాలు విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 9న అన్ని జిల్లా కేంద్రాల్లో అవార్డులు ప్రదానం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.పదో తరగతిలో 500 (83.33 శాతం) పైన మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ప్రతి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మొత్తం ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు ఈ అవార్డులు ఇస్తారు. వారిలో ఇద్దరు ఓసీ, ఇద్దరు బీసీ, 1 ఎస్సీ, 1 ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్‌లో 830, ఆపైన అత్యధిక మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు జిల్లాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ప్రతి జిల్లాకు 36 మంది చొప్పున ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన పది, ఇంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్‌తో పాటు రూ. 20వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించనున్నారు.

## ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ వాయిదా



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వంటి దర్యాప్తు సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక కేసులో తమ విచారణను ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ వాయిదా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలాఉంటే... ఈ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరిన్ని కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం వైఎస్ జగన్ మాజీ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి, అలాగే పి. కృష్ణ మోహన్ రెడ్డిలు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా, ఇతర నిందితుల రిమాండ్ నివేదికలలో వీరి పేర్లు వెలుగులోకి రావడంతో, ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డిలతో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వారికి ఊరట లభించలేదు. హైకోర్టు వారి పిటిషన్లను తిరస్కరించింది.

## చల్లపల్లి రాజా తనయుడు, మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ కన్నుమూత



చల్లపల్లి: చల్లపల్లి రాజా తనయుడు, మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీమంతురాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్(86) కన్నుమూశారు. కోయంబత్తూరులోని స్వగృహంలో ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం శనివారం కృష్ణా జిల్లా చల్లపల్లికి తీసుకురానున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. చల్లపల్లిలోని ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాలకు అంకినీడు ప్రసాద్ కరస్పాండెంట్‌గా ఉన్నారు.

**అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటు: మండలి బుద్ధప్రసాద్**

మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపారు. జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల సొంతమన్నారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలుగా ఈ ప్రాంతంలోని మోపిదేవి, శ్రీకాకుళం, పెదకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగలోని ప్రముఖ ప్రాచీన దేవాలయాల అభివృద్ధి, నిర్వహణలో శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దూర్ బాటలో అంకినీడు ప్రసాద్, వారి సోదరులు విశేష కృషి చేశారన్నారు. ఎస్ఆర్‌వైఎస్‌పీ ఉన్నత పాఠశాల, కళాశాల ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటన్నారు.

**ఎవరు వెళ్లినా సాయం చేసేవారు: ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ**

"మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ మాకు అత్యంత సన్నిహితులు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఎవరు వెళ్లినా సమస్యలు విని సహాయం చేసే గొప్ప మనిషి. వివాదరహితుడిగా అన్ని వర్గాల ప్రజల ప్రేమాభిమానాలు పొందిన మానవతా వాది, అరుదైన రాజకీయ నేత. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి" అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజ్యసభకు కమల్ హాసన్ నామినేషన్



న్యూఢిల్లీ :మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి తమిళనాడు సీఎం ఎంకే.స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ హాజరయ్యారు. ఇటీవల తన చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దాంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ వాయిదా వేసుకున్నారు. సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. థగ్ లైఫ్ చిత్రం గురువారం విడుదలవడంతో నేడు నామినేషన్ దాఖలు చేశారు. కమల్‌తో పాటు మరో ముగ్గురు డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు.కమల్ 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించింది. ఇందుకుగాను చేసుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్‌ఎం ప్రచారం చేసింది. దీంతో 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు.ఇటీవల నిర్వహించిన 'థగ్‌లైఫ్' సినిమా ఈవెంట్‌లో తమిళం నుంచే కన్నడ పుట్టిందని కమల్ వ్యాఖ్యానించడంతో భాషా వివాదం మొదలయ్యింది. కమల్ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో కర్ణాటకలో థగ్‌లైఫ్ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ ఆ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) హైకోర్టును ఆశ్రయి ంచింది. ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తంచేసింది. క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమ య్యేవని వ్యాఖ్యానించింది. దీంతో ఈ చిత్రాన్ని కర్ణాటకలో ప్రస్తుతానికి విడుదల చేయకూడదని కమల్‌హాసన్ నిర్ణయించారు.

# పెదపాడు గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

## పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ

## కృతజ్ఞతలు తెలిపిన గ్రంథాల అధికారి దుగ్గిపోగు జాన్ బాబు



ఏలూరు సిటి,( రాయల్ జర్నలిజం))వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పెదపాడు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం తోపాటు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓలంకపల్లి మహాలక్ష్మయ్య, ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆర్ వి. రవి కుమార్, శ్రీకృష్ణ గురుకులం స్కూలు ఉపాధ్యాయులుశేటికం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఎంపీపీ స్కూల్ హెచ్.ఎం వేల్పుల ప్రభాకర్ అధ్యక్షత వహించగా ఈ వేసవి విజ్ఞాన శిబిరం ఏప్రిల్ 28 నుండి నేటి వరకు అనగా 34 రోజులు దిగ్విజయంగా నిర్వహించినట్లుగ్రంథాల అధికారి దుగ్గిపోగు జాన్ బాబు తెలిపారు. వివిధ స్కూల్స్ నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. హాజరైన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో (చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ ) పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీద బహుమతులు, ప్రశంసా పత్రాలులను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఈ సమ్మర్ క్యాంపు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేసి, విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వార్తాపత్రికలు మరియు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులు సెల్ ఫోన్ అనే భూతాన్ని వదిలి గ్రంథాలయాం బాట పట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచించి శుభాకాంక్షలు తెలియజేసినారు. గ్రంథాల అధికారి దుగ్గిపోగు జాన్ బాబు వందన సమర్పణ చేస్తూ ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిథులకు, విద్యార్థిని విద్యార్థులకు, ఇప్పటివరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించిన రిసోర్స్ పర్సన్ లకు, గ్రంథాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసి, ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించే చదవడం మాకిష్టం అనే కార్యక్రమానికి వచ్చి విజ్ఞానాన్ని



పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమం ముగింపు పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్ పంపిణీ చేశారు.

# ఆప్కాబ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు



**ఏలూరు(జూన్ 06)**( రాయల్ జర్నలిజం): ఆప్కాబ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ కార్యాలయంలో శుక్రవారం ఆప్కాబ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. ఢిల్లీలో పామాయిల్ రైతులకు సంబంధించి అత్యవసర సమావేశం ఉండటం వల్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ మహేష్ కుమార్.. గన్ని వీరాంజనేయులుకు తెలిపారు.ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విషయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన గన్ని వీరాంజనేయులకు సము చిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాంధ్రలో జిల్లా జలవనరుల శాఖి అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది

ఏలూరు,జూన్:06:( రాయల్ జర్నలిజం) యోగాంధ్రలో జిల్లా,వివిధ మండలాలు జలవనరులు శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సుమారు 90 మంది పాల్గొన్నారని జిల్లా జలవనరులు శాఖ సూపరిండెంటు ఇంజనీరు పి.నాగార్జున రావు తెలిపారు.యోగాంధ్ర మాసవేడుకలు కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక వట్లూరు టిటిడిసిలో నిర్వహించిన యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొని యోగా అభ్యాసనాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా జలవనరులు శాఖ సూపరిండెంటు ఇంజనీరు పి.నాగార్జున రావు మాట్లాడుతూ యోగా అందరి జీవితాల్లో ఒక భాగం కావాలని, ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించుకుంటే మంచి ఆరోగ్య ఫలితాలు వస్తాయన్నారు.యోగాతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై తెలిసినవారు తెలియనివారికి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.యోగా ఆసనాలతో మంచి ఆరోగ్యంతో పాటు చేస్తున్న వృత్తిలో చురుకుగా పాల్గొని సంతృప్తిని పొందుతారన్నారు. యువత చదువు,ఆటలు,పాటలు, అన్నింటిలో చురుకుగా ఉంటూ మంచి ఫలితాలను సాధించుతారని అన్నారు.ఏపి ఎన్జీవో అసోసియేషన్ నాయకులు సి.హెచ్.శ్రీనివాస రావు మాట్లా డుతూ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో, కార్యాలయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతు ంటా రని,యోగా ఆసనాలు అలవాటు చేసుకుని ఒత్తిడిని తట్టుకుని పని చేయడానికి యోగాభ్యాసం దివ్య ఔషధం లాగా పనిచేస్తుం




దన్నారు. సుమారు 197 దేశాల్లో యోగాను అనుసరిస్తూ కోట్ల మంది ప్రజలు మానసికఉల్లాసం పొందుతున్నారని,యోగాంధ్ర కార్యక్రమం ప్రజలకు చాలా ఉపయోగం ఉంటుందని, అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ నెల 21వ తేదీన జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని కోరుతూ, ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని ఒక మంచి సంకల్పంతో ముందుకు తీసుకెళ్ళతున్న భారత ప్రధాని నరేంద్రమోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జలవనుల శాఖ డిప్యూటి సూపరిండెంటు పి.ధనంజేయులు,ఇఇలు దేవ ప్రకాష్,జగదీష్, కె.రాజు,ఏపి ఎన్జీవో అసోసియేషన్ నాయకులు సి.హెచ్.శ్రీ నివాసరావు,వివిధ మండలాల జలవనరుల శాఖ అధికారులు,ట్రైనర్స్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్టా



సీతానగరం ( రాయల్ జర్నలిజం) కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగిన శ్రీ వరసిద్ధి వినాయక పునర్నిర్మాణ ఆలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ .ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నవితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయం కమిటీ వారు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సత్కరించి ప్రసాదం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



సీతానగరం ( రాయల్ జర్నలిజం)రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. పుణ్యక్షేత్రం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దర్శించుకుని,ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడు తూ వేపకాయల సాయిబాబా ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు.ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మూడు రోజులపాటు ఈ ఆలయం వద్ద విశేష పూజా కార్యక్రమంలో నిర్వహించి ఆఖరి రోజున సుమారు 10వేల మందికి అన్నదానకార్యక్రమంచేపట్టడం జరిగిందన్నారు.ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 25 మంది స్వామి వారి మాల ధారణ ధరించి వివిధ స్వామివారి సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.స్వామి వారి చల్లని ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ సంతోషంగా జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కర్రి వీరబాబు, పేపకాయల ఈశ్వర రావు కందుల శ్రీనాథ్,పలివెల అంజి, పేపకాయల రాంబాబు, కంటే వినయ తేజ, ఎర్రగాల వెంకన్న, యర్రంశెట్టి పోతురాజు, యర్రంశెట్టి శ్రీను ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మలబార్‌లో ఆర్టిస్ట్రీ షో




ఏలూరు ( రాయల్ జర్నలిజం): ఆభరణాల కొనుగోలుదారుల కోసం అత్యున్నత నాణ్యత, హామీతో మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ అందిస్తుందని మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ డైరెక్టర్ జైనుద్దీన్ తెలిపారు. స్థానిక ఎన్ఆర్ పేట లోని మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ షోరూం నందు ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జువలరీ ఆభరణాల ప్రదర్శనను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైనుద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల ఆరో తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణతతో అంతులేని హుందాతనంతో కూడిన ఆభరణాలు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఆభరణం కళాతక్షతకి నిదర్శనమ న్నారు.ఈ సేకరణలో మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ యొక్క ప్రత్యేకమైన బ్రాండ్‌లను కలిగివున్నావన్నారు. మైన్ డైమండ్ జ్యువెలరీ, ఎరా అన్‌కట్ డైమండ్స్, ప్రెసియా రత్నాల ఆభరణాలు, ఎథ్నిక్స్ హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ, విరాజ్ రాయల్ పోల్కి జ్యువెలరీ ప్రత్యేక ఆకర్షణలో అందుబాటులో ఉన్నాయన్నారు. తమ వినియోగదారులకు 11 నాణ్యమైన వాగ్దానాలు అందిస్తునమ్మన్నారు. ఖచిత్రమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు , ఆభరణాల రాళ్ల విలువతో కు పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిరహణ, పాత బంగారు ఆభరణాలను విక్రయించేటపుడు బంగారానికి 100 శాతం అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 - పాయింట నాణత పరీక్షలు నిరహించి



అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ నర్సింగ్, సుస్మిత, జిస్మ్, తులసి, సుష్మా, రమ్య, ఝన్సీ పాల్గొన్నారు

# క్యూఆర్ కోడ్‌తో జనాభా నిర్వహణపై ప్రజాభిప్రాయం

ఏలూరు ( రాయల్ జర్నలిజం)):జనాభా నిర్వహణ విధానంపై ప్రజలను భాగస్వాములను చేసేందుకు ఈనెల 20వ తేదీ వరకు క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ప్రణాళిక శాఖ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రణాళిక శాఖ ప్రచురించిన జనాభా నిర్వహణ విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం గోడపత్రికను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా సమతుల్యత సాధించే దిశలో జూన్ 20 లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకో వాలని సూచించారు. రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం(పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదన్నారు. జనాభా నిర్వహణ రూపకల్పనలో ప్రజలను భాస్వాములను చేసేందుకు ముఖ్య




ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి 9 ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈనెల 20వ తేదీ లోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉందని, అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు, సలహాలు, ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, అశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు, రూపొం దించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ సర్వే యువత తమ భవిష్యత్ ను ప్రణాళిక బద్దంగా నిర్మించుకు నేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా ఉద్యోగస్తులు తమపని, కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతు అందించడంలో కూడా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్. వాసుదేవ రావు, వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# తెలంగాణకు భారీగా పెట్టుబడులు..



హైదరాబాద్: తెలంగాణ బిగ్ అచీవ్‌మెంట్ సాధించింది. నిన్న హ్యుందయ్, ఇవాళ రఫెల్‌తో తెలంగాణకు పెట్టుబడుల వరద కొనసాగుతోంది. రాఫెల్ తయారీదారు డస్సాల్ట్ ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో రాఫెల్ కీలకమైన నిర్మాణ విభాగాలు తయారు చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం%ౌ% ప్రపంచ మార్కెట్‌ల కోసం రాఫెల్ ఫైటర్ జెట్‌ల ఫ్యూజ్‌లేజ్‌ను ఇకపై హైదరాబాద్‌లో ఉత్పత్తి చేయనున్నారు. రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్‌లను ఫ్రాన్స్ వెలుపల ఉత్పత్తి చేయడం ఇదే మొదటిసారి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో రాఫెల్ కీలకమైన నిర్మాణ విభాగాల తయారీ కోసం ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే కేంద్రంలో.. వెనుక ఫ్యూజ్‌లేజ్ పార్శ్వషెల్స్‌తో సహా పూర్తి వెనుక భాగం, సెంట్రల్ ఫ్యూజ్‌లేజ్, ముందు భాగం ఉండనున్నాయి. ఇవి రాఫెల్ యుద్ధ మిమానాలలో కీలక భాగాలు. మొదటి ఫ్యూజ్‌లేజ్.. 2028 ఆర్థిక సంవత్సరంలో అసెంబుల్ పూర్తి చేసుకుని బయటకు వస్తాయని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్‌లను తయారవుతాయని అంచనా వేస్తున్నారు.దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం 'హ్యుందాయ్ కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను తెలంగాణలో స్థాపించనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు.. ఈవీ సహా.. అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం ఉంటుంది. జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు 8వేల 528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. జహీరాబాద్ నిమ్జ్‌లో ఆర్ అండ్ డీ సెంటర్‌ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ తొలుత భావించినా.. తాజాగా టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో.. దాదాపు 4వేల 200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. హ్యుందయ్ కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నారని, పెట్టుబడులపై ఒప్పందం చేసుకుంటారని తెలుస్తోంది. తెలంగాణ రైజింగ్ పేరుతో.. సీఎం రేవంత్ దావోస్ పర్యటనలు, దక్షిణ కొరియా యాత్రల ఫలితమే ఈ పెట్టుబడులని అంటోంది ప్రభుత్వం. సియోల్‌లో హ్యుందయ్ సీఈఓతో చర్చించడంతోనే 8వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని చెబుతుంది.

# సద్గురు 'కావేరి కాలింగ్' ఉద్యమం నయా రికార్డు..

న్యూఢిల్లీ : కావేరి కాలింగ్ అనేది పర్యావరణ పరిరక్షణ కోసం సద్గురు చేపట్టిన ఓ విప్లవాత్మక పర్యావరణ పునరుద్ధరణ కార్యక్రమం. ట్రిలియన్ ట్రీస్: ఇండియా ఛాలెంజ్ ద్వారా టాప్ ఇన్నోవేటర్‌గా పేరుపొందిన ఈ ఉద్యమం.. 8.4 కోట్ల మందికి జీవనాధారమైన కావేరి నదిని పునరుజ్జీవింపజేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు ప్రైవేట్ వ్యవసాయ భూముల్లో 242 కోట్ల మొక్కలను నాటడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. ఇది చెట్ల ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ మొక్కల పెంపకం కార్యక్రమం నేలను సారవంతం చేయడానికి, నీటి నిలుపుదలని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కావేరి కాలింగ్ పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా రైతులు తమ పొలాల గట్లలో, నదులు, కాలువల తీరాల వెంట మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. తద్వారా కావేరీ నది ఏడాది పొడవునా గలగలా పారేందుకు దోహదపడుతుంది.కావేరి కాలింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సేవ్ సాయిల్ ఉద్యమ ప్రతినిధి ఆనంద్ ఎథిరాజలు మాట్లాడుతూ.. %ఖచీఖీజజజ-జూ%29 శిఖరాగ్ర సమావేశం, %ఖచీజజణ- జూ%16 సందర్భంగా మేము ప్రచారం చేస్తున్న ముఖ్య అంశాలలో ఇది ఒకటి అని అన్నారు. ప్రపంచ వాతావరణ ఆర్థిక సహాయంలో 4 శాతం కంటే తక్కువ వ్యవసాయం, ఆహార వ్యవస్థలకు చేరుతోందని ఆయన అన్నారు. వాతావరణ మార్పును వాతావరణంలో పరిష్కరించలేం. ఈ సమస్యను నేల ద్వారా మాత్రమే పరిష్కరించాలి. చెట్ల ఆధారిత వ్యవసాయం ద్వారా నేల పునరుత్పత్తిపై ఎక్కువ దృష్టి, పెట్టుబడి పెట్టడం ప్రస్తుతం అవసరంగా మారింది. మేము అదే చేస్తున్నాం. ప్రతి సంవత్సరం కోటి మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని సాధించడానికి నాణ్యమైన మొక్కలను పెద్ద మొత్తంలో అందించడం కూడా చాలా ముఖ్యం. కావేరి కాలింగ్ ఉత్పత్తి కేంద్రాలు ఈ ప్రయత్నంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

రెండు నర్సరీలు.. కోటి మొక్కలు

మొక్కల ఉత్పత్తి కేంద్రాలలో.. కడలూరులో ఓ నర్సరీ ఉంది. ఇది ప్రపంచంలోని అతిపెద్ద సింగిల్-సైట్ నర్సరీలలో ఒకటి. దీనిని పూర్తిగా మహిళలే నిర్వహిస్తున్నారు. ఈ నర్సరీ 85 లక్షల మొక్కలను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంది. మిగతా 15 లక్షల మొక్కలను తిరువణ్ణామలైలోని నర్సరీ ఉత్పత్తి చేస్తుంది. ఈ రెండు కేంద్రాలు కావేరీ కాలింగ్ ఉద్యమానికి వెన్నెముకగా నిలుస్తున్నాయి. ఈ నర్సరీలు తమిళనాడు అంతటా 40 పంపిణీ కేంద్రాలను, కర్ణాటకలో 10 కేంద్రాలకు సరఫరా చేస్తాయి. ఈ నర్సరీల్లో టేకు, ఎర్రచందనం, రోజ్‌వుడ్, మహోగనితో సహా 29 మేలిరకం కలప జాతులను ఒక్కో మొక్కకు రూ. 3 సబ్సిడీ రేటుకు అందిస్తున్నాయి.సద్గురు సన్నిధి బెంగళూరులోని నర్సరీ డిసెంబర్ 2023లో ప్రారంభించినప్పటి నుండి లక్ష మొక్కలను నాటింది. ప్రస్తుతం ఇది 1.3 లక్షలకు పైగా మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకుంది. కావేరీ కాలింగ్ రైతుల జీవనోపాధిని సైతం మెరుగుపరుస్తుంది. కావేరీ కాలింగ్ 32 వేలకుపైగా వ్యవసాయ భూములను సందర్శించడానికి 160కిపైగా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లను సైతం నియమించింది. ఈ ఎగ్జిక్యూటివ్‌లు మొక్కల ఆధారిత వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తారు. అలాగే నేల రకం, నేల లోతును తనిఖీ చేయడం, నీటి పరీక్షను నిర్వహించడం, తద్వారా వ్యవసాయ భూములకు అనువైన చెట్ల జాతులను సిఫార్సు చేయడం వంటి వాటిపై రైతులకు సూచనలిస్తారు.

రైతులకు సలహాలు, సూచనాలకు హెల్ప్‌లైన్..

ఫీూలు, చీ+ూలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వ్యవసాయ

# లగేజ్ బ్యాగులో మహిళ డెడ్‌బాడీ.. 24 గంటల్లో ఛేదించిన పోలీసులు.. వారెవ్వా

హైదరాబాద్: హైదరాబాద్ పోలీసులు 24 గంటల వ్యవధిలో ఓ మర్డర్ కేసును పరిష్కరించారు. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల సంచలనం సృష్టించిన ట్రావెల్ బ్యాగ్‌లో మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. బాచుపల్లిలోని నిర్మానుష్య ప్రాంతంలో అనుమానాస్పదంగా పడి ఉన్న ట్రావెల్ బ్యాగ్ నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి బ్యాగు ఓపెన్ చేసి చూడగా.. లోపల ఒక యువతి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, కేసును 24 గంటల్లో సాల్వ్ చేయడంతో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.దర్యాప్తులో మృతురాలు నేపాల్‌కు చెందిన యువతిగా గుర్తించారు. ఈ కేసులో నిందితుడు కూడా నేపాల్‌కు చెందిన విజయ్‌గా పోలీసులు నిర్ధారించారు. మే 23న వ్యక్తిగత విభేదాల కారణంగా విజయ్ యువతిని రూమ్‌లో హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. హత్య అనంతరం యువతి మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి బాచుపల్లి ప్రాంతంలో పడేశాడు. కేసు ఛేదనలో సీసీటీవీ ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడింది. అంతేకాకుండా.. గత 10 రోజులుగా ట్రావెల్ బ్యాగ్ కొన్న వారి వివరాలు సేకరించి.. సీసీ విజువల్స్ ద్వారా నిందితుడ్ని ట్రాక్ చేశారు. నిందితుడు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని ఓ షాపులో నుంచి బ్యాగ్ కొన్నట్లు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా విజయ్‌ను గుర్తించి.. అతని కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచారు. చివరికి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారణలో అతను హత్య ఒప్పుకున్నట్లు తెలిపారు.ఇద్దరూ సహజీవనం చేశారని%ౌ% యువతి గర్భం దాల్చడంతో గొడవ మొదలైనట్లు సమాచారం. ఈ



క్రమంలోనే యువతిని విజయ్ చంపేసినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో విజయ్‌కి ఎవరెవరు సహకరించారు? ఏయే రూపంలో హెల్ప్ చేశారనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు.

# పాక్‌స్తాన్‌నే కాదు.. కాంగ్రెస్‌ను ఇరుకున పెడుతున్న ఎంపీ శశిథరూర్..!




న్యూఢిల్లీ : నరేందర్.. సరెండర్ అయ్యారన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు శశిథరూర్ నుంచి వచ్చిన సమాధానం బీజేపీకి ఆయుధంగా మారింది. పాక్‌తో కాల్పుల విరమణ విషయంతో మూడో దేశం ప్రమేయం లేదన్న థరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారాయి. అమెరికా పర్యటనలో పాక్ కుట్రను సవివరంగా వివరిస్తున్నారు శశిథరూర్.ఆపరేషన్ సింధూర్‌పై ప్రపంచ దేశాలకు వాస్తవాలను వివరించడంలో కేంద్రం పంపించిన అఖిలపక్షం బృందాలు సూపర్ సక్సెస్ అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో వెళ్లిన బృందం పాకిస్తాన్‌ను చీల్చి చెండాడంలో విజయవంతమవు తోంది. శశిథరూర్‌ను బృందానికి లీడర్‌గా నియమించి మోదీ సర్కార్ రెండు లక్ష్యాలను సాధిస్తోంది. ఓవైపు పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టడమే కాదు.. కాంగ్రెస్‌కు కూడా చుక్కలు చూపిస్తున్నారు.ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తోంది శశిథరూర్ బృందం.. అమెరికా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు శశిథరూర్. డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో బెదిరించడంతోనే భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. దీంతో ఆయన రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టినట్టుగా భావించాల్సి వస్తోంది. ఆపరేషన్ సింధూర్‌పై కాంగ్రెస్ లోనే భిన్నాభిప్రాయాలు ఉన్నట్టు థరూర్ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయి. రాహుల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఆపరేషన్ సింధూర్‌పై కేంద్రానికి ప్రశ్నలు సంధిస్తుంటే, థరూర్ మాత్రం మోదీకి మద్దతుగా మాట్లాడుతున్నారు. ఇది బీజేపీకి కొండంత బలాన్ని ఇస్తోంది.పాకిస్తాన్‌తో యుద్ధాన్ని కోరుకోవడం లేదని, కాని ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంతోనే ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతంగా నిర్వహించామని అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్ వివరించారు. భారత్ పరిస్థితి ఏమిటన్నది అమెరికాకు క్లియర్‌కట్‌గా అర్థమైందన్నారు. భారత్ చర్చలకు సిద్ధంగా ఉందని.. కానీ బలవంతంగా కాదని స్పష్టం చేశారు."పాకిస్తాన్‌తో మేము యుద్ధాన్ని కోరుకోవడం లేదు.. పాక్ పౌరులపై మాకు దాడి చేసే ఉద్దేశ్యం లేదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంతోనే వాళ్ల స్థావరాలపై మేము దాడి చేశాం. ఉగ్రవాద శిబిరాలను ఎందుకు మూసేయడం లేదు. టెర్రర్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. మీరు దీనికి సిద్ధంగా లేనందునే విధి లేని పరిస్థితుల్లో దాడులు చేశామని" థరూర్ అన్నారు.ఐదు దేశాల్లో శశిథరూర్ బృందం పర్యటిస్తోంది. గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, అమెరికా దేశాల్లో ఆపరేషన్ సింధూర్‌పై పూర్తి క్లారిటీ ఇచ్చారు. కొలంబియా తొలుత పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించింది. భారత్ దాడిలో పాక్‌లో చిన్న పిల్లలు చనిపోయారని, వాళ్లకు సంతాపం తెలుపుతున్నట్టు ప్రకటించింది. కాని శశిథరూర్ పర్యటన తరువాత కొలంబియా తన స్టేట్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంది.

# సాధారణ వాహన తనిఖీలు.. బైక్స్‌పై అనుమానాస్పదంగా యువకులు.. చెక్ చేయగా

అమరావతి : విజయవాడలో మరోసారి డ్రగ్స్ కలకలం మొదలైంది. బుధవారం రాత్రి నిర్వహించిన పోలీసు తనిఖీల్లో అనూహ్యంగా 33 గ్రాముల ఎండీఎంఏ బయటపడింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న.. పోలీసులు వారి నుండి సెల్ ఫోన్లు, వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు డ్రగ్స్ మూలాలు కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నారు.విజయవాడలోని రామవరప్పాడు రింగ్ దగ్గర అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రామవరప్పాడు ఫ్లై ఓవర్ వైపు నుండి విజయవాడ వైపు అనుమానాస్పదంగా వెళుతున్న రెండు వాహనాలను తనిఖీ చేశారు. ఓ ఇనుప పెట్టెలో వైట్ కలర్ క్రిస్టల్ వీణహీూ డ్రగ్స్ ప్యాకెట్లు



రెండు, పర్పుల్ కలర్ క్రిస్టల్ ఎండీఎంఏ డ్రగ్స్ ప్యాకెట్ ఒకటి, రెడ్ కలర్ క్రిస్టల్ ఎండీఎంఏ అడ్రస్ ప్యాకెట్ ఒకటి మొత్తం సుమారు 33 గ్రాముల డ్రగ్స్ లభించాయి. రెండు బైకులతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.నూజివీడుకు చెందిన మనోహర్ ద్వారా ఢిల్లీకి చెందిన రింకు నుండి ట్రాక్ ఆన్, డీటీడీసీ కొరియర్ల ద్వారా దిగుమతి చేసుకున్నట్లు విచారణలో తెలిసింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిలో సనత్ నగర్ కు చెందిన తిరుమలశెట్టి జీవన్ కుమార్, టీచర్స్ కాలనీకి చెందిన బొంతు నితీశ్ కుమార్, యనమలకుదురుకు చెందిన తరుణ్ ప్రసాద్‌లు ఉన్నారు.

# దోషులను శిక్షించాలని యావత్ దేశం కోరుకుంది.. సరియైన శిక్ష పడింది: మోహన్ భగవత్

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత రాజకీయ వర్గాలు చూపిన పరస్పర అవగాహన, భారతదేశం తీసుకున్న చర్యలు కొనసాగాలని, శాశ్వత లక్షణంగా మారాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, ప్రజలు దోషులను శిక్షించాలని కోరుకుంటున్నారని, కేంద్రం కఠినచర్యలు తీసుకొని శిక్ష విధించారని ఆయన అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత తీసుకున్న చర్యలో మన దేశ నిర్ణయాధికారుల దృఢత్వాన్ని మనమందరం చూశామన్నారు.గురువారం(జూన్ 05) ఆర్ఎస్ఎస్ వాలంటీర్ల కోసం జరిగిన కార్యకర్త వికాస్ వర్గ్ ముగింపు కార్యక్రమంలో మోహన్ భగవత్ ప్రసంగిస్తూ, సమాజం కూడా ఐక్యత సందేశాన్ని ఇచ్చింది అని అన్నారు. హేయమైన ఉగ్రవాద దాడి తర్వాత, ప్రజలు విచారంగా, కోపంగా ఉన్నారు. దోషులను శిక్షించాలని కోరుకున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సరియైన శిక్ష విధించారు" అని భగవత్ అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత తీసుకున్న చర్యలో మన దేశంలోని నిర్ణయాధికారుల ధైర్యాన్ని అందరూ చూశారని ఆయన అన్నారు. పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత చర్య తీసుకోవడం జరిగింది. ఇది మరోసారి మన సైన్యం శక్తిని చూపించింది. అధికారుల దృఢత్వం కూడా కనిపించింది. రాజకీయ వర్గం కూడా పరస్పర అవగాహనను ప్రదర్శించారు. సమాజం కూడా దాని ఐక్యత సందేశాన్ని చాటి చెప్పారన్నారు. ఇది ఇలాగే కొనసాగాలని, శాశ్వత లక్షణంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశం తన భద్రతా విషయాలలో స్వావలంబన కలిగి ఉండాలని మోహన్ భగవత్ అన్నారు. "భారతదేశంతో ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేని వారు పరోక్ష యుద్ధం అనే విధానాన్ని అవలంబించడం ద్వారా మన దేశాన్ని రక్తసిక్తం చేయాలనుకుంటున్నారు" అని మోహన్ భగవత్ అన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వచ్ఛంద శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి గిరిజన నాయకుడు, మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, పివి నరసింహారావు మంత్రివర్గంలో భాగమైన అరవింద్ నేతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నేతమ్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం మత మార్పిడి అంశాన్ని తీవ్రంగా పరిగణించలేదని అన్నారు. "ఈ ప్రాంతంలో సహాయం చేయగల ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ మాత్రమే అని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా సత్కరించినందుకు సంఘ్, సర్ సంఘచాలక్‌లకు నా కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటిసారి ఇక్కడికి వచ్చానని, ఇక్కడ చాలా అర్థం చేసుకున్నానన్నారు. ఇది సంఘ్ శతాబ్ది సంవత్సరం. దేశ ఐక్యత, సమగ్రత, సామరస్యం కోసం సంఘ్ గొప్ప పని చేసిందని అరవింద్ నేతమ్ అన్నారు. మత మార్పిడి ఒక పెద్ద సవాలు అని ఆయన అన్నారు. సంఘ్ నుండి చాలా అంచనాలు ఉన్నాయి. దీనిలో సంఘ్ తన వేగాన్ని పెంచాల్సి ఉంటుంది. బస్తర్ నక్సలిజం, మత మార్పిడితో పోరాడుతోందని అరవింద్ నేతమ్ ప్రశంసించారు.కార్యకార్ట్ వికాస్ వర్గ్ ద్వితీయ అనే 25 రోజుల శిక్షణా శిబిరం మే 12న నాగ్‌పూర్‌లోని రేషంబాగ్‌లోని డాక్టర్ హెడ్గేవార్ స్మృతి మందిర్‌లో ప్రారంభమైంది. ఇందులో దేశవ్యాప్తంగా 840 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# బక్రీద్ వేళ ముస్లింలను టార్గెట్ చేసిన పవన్ .. షాకింగ్ ట్వీట్ !

అమరావతి : ఇన్నాళ్లు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క అన్నట్టుంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యవహార శైలి. కొంతకాలం ముందు వరకు పవన్ మాటల్లో, స్పీచ్ లలో గమనిస్తే కమ్యూనిజం భావాలు, సర్వమతాలను గౌరవిస్తాను అంటూ తెగ ఊదరగొట్టేవారు. ఏకంగా తన భార్య సైతం క్రిస్టియన్ అని.. ప్రార్ధన కూడా చేశానని అన్నారు. అలానే ముస్లీం సోదరులు అంటే గౌరవం ఉందని.. ఎప్పుడూ అండగా ఉంటానని వ్యాఖ్యానించేవారు. కులమతాలు అనే ప్రస్తావన లేకుండా.. అందరికీ సమన్యాయం జరగాలని మాట్లాడిన సందర్భాలు ఎన్నో చూశాం.సినిమాల పరంగా కంటే పవన్ ని వ్యక్తిగతంగా ఇష్టపడే వారు ఎక్కువమంది ఉంటారనడంలో సందేహం లేదు. కమ్యూనిజం భావజాలం, సమన్యాయం అంటూ చెప్పే ఆయన మాటలకు ఎంతో మంది యువత బాగా కనెక్ట్ అయ్యారు. కానీ అదంతా అప్పుడండీ.. ఇప్పుడు మారిపోయాను అన్నట్టుంది పవన్ తీరు.ఎన్నికల ముందు తన కులాన్ని గౌరవిస్తాను అంటూ తన వర్గాన్ని ఆకర్షించడం మొదలుపెట్టారు పవన్. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక హిందూ సమాజమే లక్ష్యంగా.. సనాతన హిందూ అంటూ కుండబద్దలు కొట్టినట్టు స్టేట్ మెంట్ ఇచ్చారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చి.. యాత్ర కూడా ప్రారంభించారు. ఇక తిరుమల లడ్డూ ఇష్యూలో అయితే పవన్ చేసిన హడావిడి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. అలా ఆ రేంజ్ లో మారిపోయిన పవన్ ఇప్పుడు ఏకంగా పొత్తులో ఉన్న బీజేపీ కోసం ముస్లీం వర్గాలను టార్గెట్ చేశారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.ముస్లీంలు పవిత్రంగా జరుపుకునే పండుగల్లో బక్రీద్ కూడా ఒకటి. కానీ ఈసారి గతంలో ఎప్పుడూ లేని విధంగా బక్రీద్ పండుగ నేపథ్యంలో పవన్ చేసిన ట్వీట్ సర్వత్రా హాట్ టాపిక్ గా మారింది. గోవులను పవిత్రంగా పూజించే సంస్కృతి ఉన్న సమాజం మనదని.. అటువంటి గోవులను వధించేందుకు చట్టాలు అంగీకరించవని ఆ పోస్టులో రాసుకొచ్చారు. గో మాతలను సంరక్షించుకొనే దిశగా ఉన్న చట్టాలను అమలు చేయడంలో అధికార యంత్రాంగానికి ప్రజల సహకారం కూడా అవసరమని పిలుపునిచ్చారు.అంతే కాకుండా గో సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. బక్రీద్ తరుణంలో కొందరు గోవులను దొంగ చాటుగా కబేళాలకు తరలించే అవకాశం ఉందని.. అందుకే పలు జిల్లాల్లో ఇప్పటికే అధికారులు దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని వెల్లడించారు. పలు శాఖల అధికారులు సమన్వయంతో పని చేయనున్నారని.. వారికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు.

**గో సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి**



గోవులను పవిత్రంగా పూజించే సంస్కృతి ఉన్న సమాజం మనది. అటువంటి గోవులను వధించేందుకు చట్టాలు అంగీకరించవు. గో మాతలను సంరక్షించుకొనే దిశగా ఉన్న చట్టాలను అమలు చేయడంలో అధికార యంత్రాంగానికి ప్రజల సహకారం కూడా అవసరం. గో సంరక్షణపై ప్రత్యేక దృష్టిఅయితే ఈ ట్వీట్ పై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక వర్గం సానుకూలంగానే స్పందిస్తున్నప్పటికీ.. మరో వర్గం మాత్రం పెదవి విరుస్తున్నారు. ఈ తరహా ట్వీట్ ఈ సమయంలో చేస్తే మత విద్వేషాలు తలెత్తే అవకాశం ఉందని అంటున్నారు.

# తిరుమలలో అవి విసరొద్దు- టీటీడీ



అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం నాడు 78,288 మంది భక్తులు శ్రీవారి దర్శించుకున్నారు. వారిలో 32,079 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్కరోజే హుండీ ద్వారా 3.67 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 25 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 16 నుంచి 18 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.వేసవి సెలవుల కారణంగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. వైకుంఠం కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల కోసం టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాదం, మంచినీటిని అందజేసే ఏర్పాట్లు చేసింది.కాగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో పచ్చదనాన్ని 80 శాతం పెంచేందుకు చర్యలు చేపట్టామని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలోని గోగర్భం డ్యామ్ సమీపంలో గల ఆక్టోపస్ భవనం వద్ద ఈ ఉదయం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో 2,000 మొక్కలు నాటుతున్నామని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా తిరుమలలో ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తోన్నామని, ఈ పుణ్యక్షేత్రాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు పగడ్బందీగా ప్రణాళికలు అమలు చేస్తున్నాని అమన్నారు.భక్తులు వాహనాల ద్వారా తీసుకొస్తున్న ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులను వాహనాల ద్వారా ఘాట్ రోడ్లలో విసురుతున్నారని, ఫలితగా అవి పేరుకుపోతున్నాయని వెంకయ్య చౌదరి అన్నారు. దీన్ని అడ్డుకోవడానికి అలిపిరి తనిఖీ కేంద్రం వద్దే ప్లాస్టిక్ ను నియంత్రిస్తున్నామని చెప్పారు.భక్తులు తమ వాహనాల్లో నుండి ఘాట్ రోడ్లు, అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులను విసరకూడదని సూచించారు. ఈ దిశగా వారికి అవగాహన కల్పిస్తోన్నామని పేర్కొన్నారు. తిరుమలలో ప్రతి చెట్టుకు ప్రాధన్యత ఉందని, విదేశీ మొక్కలు నాటడం ద్వారా స్వదేశీ చెట్లకు హాని కలుగుతుందని చెప్పారు.అందులో భాగంగా పూర్తిస్థాయిలో పరిశోధన చేసి 40 స్థానిక మొక్క జాతులను గుర్తించి తిరుమలలో నాటుతున్నామని చెప్పారు. త్వరలో అటవీశాఖ సహకారంతో రెండు లక్షల మొక్కలను నాటుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కన్జర్వేటర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలు పొడిగింపు- ఏపీలో హాల్ట్ స్టేషన్లు..

హైదరాబాద్: వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుందీ సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధారపడుతుంటారు.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.తాజాగా మరిన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ప్రకటించారు. జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం- బెంగళూరు, విశాఖపట్నం- తిరుపతి, విశాఖపట్నం- చర్లపల్లి స్టేషన్ల మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఆయా మార్గాల్లో ఈ నెల పొడవునా ఈ ప్రత్యేక రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి.ఇప్పుడు తాజాగా చర్లపల్లి నుంచి తమిళనాడులోని రామనాథపురం మధ్య రాకపోకలు సాగించే మరో ప్రత్యేక రైలును పొడిగించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు



వెల్లడించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.చర్లపల్లి నుంచి ప్రతి రోజూ సాయంత్రం 4:45 నిమిషాలకు బయలుదేరే నంబర్ 07695 ప్రత్యేక రైలు మరుసటి రోజు రాత్రి 11:55 నిమిషాలకు రామనాథపురానికి చేరుకుంటుంది. రామనాథపురం నుంచి ప్రతిరోజూ ఉదయం 9:10 నిమిషాలకు బయలుదేరే నంబర్ 07696 ప్రత్యేక రైలు మరుసటి రోజు సాయంత్రం 5:45 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మూర్, చెంగల్పట్టు, విల్లుపురం, తిరుప్పదిరిప్పులియూర్, చిదంబరం, సర్కాజీ, మైలాడుథురై, తిరువారూర్, తిరుతురైపూండీ, ఆదిరామపట్టణం, పట్టుక్కోట్టై, ఆరంతంగి, కారైకుడి, శివగంగ, మనమదురై మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది.ముందుగా ప్రకటించిన విధంగా చర్లపల్లి నుంచి బయలుదేరే ఈ రైలు గడువు ఈ నెల 11వ తేదీన ముగియాల్సి ఉండగా.. 25వ తేదీ వరకు పొడిగించారు. రామనాథపురం నుంచి బయలుదేరే రైలు గడువు ఈ నెల 13వ తేదీన ముగియాల్సి ఉండగా.. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో 27వ తేదీ వరకు పొడిగించారు.

# 5 వేల రోజులు.. 6904 కోట్లు.. జగన్ పై ఆనం పంచ్‌లు..!

తెనాలి: ఘటన బాధితుల్ని పరామర్శించి చంద్రబాబును కూడా కేసులుంటే కొడ్తారా అంటూ జగన్ వేసిన ప్రశ్నకు టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి ఘాటు కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబును రోడ్డుపై కొట్టాలని జగన్ అంటున్నారని, ఆయనపై 24 కేసుల్లో 22 కేసులు మీరే పెట్టారని జగన్ కు వెంకట రమణారెడ్డి గుర్తుచేశారు. ఇందులో రెండే మామూలు కేసులని, మిగతావి కావాలని పెట్టిన కేసులే అన్నారు.పేదలకు ఉచిత ఇసుక ఇచ్చినందుకు చంద్రబాబుపై ఓ కేసు పెట్టారని, పుంగనూరులో చంద్రబాబు దాడి చేయించారని మరో కేసు పెట్టారన్నారు. బహిరంగసభలో జనాల్ని ఇబ్బందిపెట్టారని మరో కేసు పెట్టారన్నారు. మరో సభలో లౌడ్ స్పీకర్లు వాడారనేది మరో కేసన్నారు. కరోనాపై సోషల్ మీడియాలో అవగాహన చేసినందుకు ఇంకో కేసు పెట్టారన్నారు. ఇన్ని దొంగ కేసులు పెట్టి చంద్రబాబును తెనాలిలో ముగ్గురు రౌడీ షీటర్లతో పోలుస్తున్నారని ఆక్షేపించారు.వాళ్లంతా పిల్లకాయలంటున్నారని, ఇందులో ఒకరు కేజీ గంజాయితో దొరికారని, మరొకరు అమ్మాయిని రేప్ చేయబోయాడని, ఇంకొకడు ఆటో దొంగలించాడని, ఇలాంటి వారి కోసం జగన్ తెనాలి వెళ్లారన్నారు. జగన్ ఓడిపోయి ఏడాది అయ్యిందని, ఈలోపు మందులు తీసుకుని కోలుకోవచ్చు కదా అన్నారు. ఎవరిని ఎవరితో పోలుస్తున్నారో తెలియదా అని ప్రశ్నించారు. జగన్ చెప్పినట్లు చంద్రబాబును రోడ్డుమీద ఈ కేసుల కోసం కొట్టాలంటే.. మిమ్మల్ని దేంతో కొట్టాలని ఆనం ప్రశ్నించారు.జగన్ పై 31 కేసులున్నాయని, ఇందులో సీబీఐ కేసులు 11 అని, ఈడీ కేసులు 7 అని అన్నారు. ప్రపంచ రికార్డు స్థాయిలో 3452 సార్లు జగన్ కోర్టు వాయిదాలు తీసుకున్నారని గుర్తుచేశారు. జగన్ హరీష్ సాల్వే, అభిషేక్ సంఘ్వీ, ముకుల్ రోహత్గీ వంటి లాయర్లను పెట్టుకుని జైల్లో నుంచి తప్పించుకుని వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. వీరికి గంటకు 12 నుంచి 25 లక్షలు ఫీజులు కట్టాలన్నారు.6904 కోట్లు జగన్ లీగల్ ఫీజులకు ఖర్చుపెట్టారనేది తమ అంచనా అని ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. జగన్ పై కేసులు నమోదై 5 వేల రోజులయిందన్నారు. ఈ రోజుకు కూడా జగన్ మీద కేసిన కేసుల్లో ఒక్క కేసు విచారణ కూడా జరగలేదన్నారు. డబ్బు అడ్డంపెట్టుకుని జైల్లో ఉండకుండా తప్పించుకుంటూ రోజుకు కోటీ 39 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారన్నారు. నిద్ర లేవగానే జైలుకు వెళ్లకుండా ఉండేందుకు ఈ మొత్తం పక్కనబెట్టాలన్నారు. 5 వేల రోజుల తర్వాత సాక్షులు కూడా కొంతమంది చనిపోయారన్నారు. తప్పు చేయకపోతే ఇన్ని వాయిదాలు ఎందుకని ఆనం ప్రశ్నించారు.



# వెన్నుపోటు దినం సక్సెస్..! వైసీపీ నెక్స్ట్ ప్లాన్ రెడీ..!



